హరహర మహాదేవ

శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు

ఆమనగల్లు : అయ్యసాగర్ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి , ఎమ్మెల్యే సతీమణి మాధవి

ఇబ్రహీంపట్నంలోని నోముల మల్లికార్జునస్వామి ఆలయంలో క్యూకట్టిన విద్యార్థులు, భక్తులు

కడ్తాల్ : ప్రత్యేక అలంకరణలో కాశీవిశ్వనాథస్వామి

యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో నందీశ్వర ఆలయంలో అభిషేకం చేస్తున్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు

జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం పలు శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఆలయాల్లో శివలింగానికి అభిషేకాలు, అర్చనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పలు చోట్ల శివపార్వతుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా ఆలయాల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

- న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, మార్చి 8

నోముల మల్లికార్జునస్వామి ఆలయం వద్ద..

పలు చోట్ల వైభవంగా శివపార్వతుల కల్యాణం

అభిషేకాలు, పూజలు చేసిన భక్తులు

కిటకిటలాడిన ఆలయాలు

చేవెళ్ల టౌన్: వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని నిర్వహిస్తున్న పూజారులు

యాచారం: నందీశ్వరాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

కడ్తాల్: మండల కేంద్రంలో పండ్లు కొనుగోలు చేస్తున్న ప్రజలు

షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ గిరిజామృత లింగేశ్వర స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

చేవెళ్ల టౌన్: శ్రీవారి కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

ఇబ్రహీంపట్నం : రాచకొండ శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మొయినాబాద్‌లోని హిమాయత్‌నగర్ చౌరస్తాలోని లోటస్ ఆలయంలో భక్తుల రద్దీ



శంకరపల్లి మండలంలోని చందిప్ప గ్రామంలోని మరకత శివాలయంలో శివలింగానికి పూజలు చేస్తున్న భక్తులు

మిన్నంటిన పండ్ల ధరలు..

మహాశివరాత్రి సందర్భంగా ఉపవాసం ఉండే భక్తులకు పండ్ల ధరలు మిన్నంటాయి. వాటర్‌మిలాన్ కిలో రూ.100, ఆపిల్ రూ.40, దానిమ్మ రూ.35, అంగూర కిలో రూ.110, అరటిపండ్లు డజన్ రూ.90 పలికాయి. అయినప్పటికీ భక్తులు పండ్లను కొనుగోలు చేశారు.

భక్తులకు తాళిబొట్టు చూపిస్తున్న అర్చకుడు

కల్యాణం.. కమనీయం

మల్లికార్జునస్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

కడ్తాల్, మార్చి 8: తలకొండపల్లి పరిధిలోని చెన్నారం గ్రామంలోని మల్లప్పగుట్టపై వెలసిన మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో భ్రమరాంబా మల్లికార్జునస్వామి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి అభిషేకాలు, అర్చన చేసి దేవతామూర్తులను పట్టువస్త్రాలతో ముస్తాబు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు గోపాలశర్మ, జ్ఞానేశ్వర్ వేద మంత్రాల మధ్య, భ్రమరాంబ మల్లికార్జునస్వామి కల్యాణోత్సవాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి-మాధవి, ప్రమీల-పాండురంగారెడ్డి, గౌరి-శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నిర్మలాశ్రీశైలం, జడ్పీటీసీ వెంకటేశ్, సీఐ ప్రమోద్‌కుమార్, ఎస్ఐ శ్రీకాంత్, ఎంపీటీసీ వందన, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ కౌసల్య, ట్రస్ట్ సభ్యులు పెంటారెడ్డి, మాల్లారెడ్డి, మాల్యానాయక్, రాజు, మాజీ సర్పంచ్‌లు వెంకట్రామిరెడ్డి, రమేశ్‌యాదవ్, భాస్కర్‌రెడ్డి, కిష్టమ్మ, శ్రీశైలం, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



భ్రమరాంబమల్లికార్జునస్వామి కల్యాణోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు

వైభవంగా బ్రహ్మోత్సవాలు

కొనసాగుతున్న కాశీవిశ్వనాథస్వామి ఆలయ వేడుకలు

పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్, మార్చి 8: మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో కొలువైన కాశీవిశ్వనాథ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం రెండవ రోజు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయం ఆలయ ఆవరణలో హోమాలు, స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని భక్తులు దర్శించుకొని అభిషేకం, పూజలు చేశారు. శివరాత్రిని పురస్కరించుకొని భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. మండల కేంద్రంలోని శివాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పూజలు చేశారు. ఏక్వాయిపల్లి గ్రామంలోని మల్లన్నగుట్టపై నిర్వహిస్తున్న మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పాల్గొన్నారు.

కల్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తి.. మహాశివరాత్రి సందర్భంగా మండల కేంద్రంతోపాటు మైసిగండి, ఏక్వాయిపల్లి గ్రామాల్లోని శివాలయాల్లో శుక్రవారం అర్ధరాత్రి నిర్వహించే పార్వతీపరమేశ్వరుల కల్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయా ఆలయ కమిటీల సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాల్లో ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, జడ్పీటీసీ దశరథ్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, ఆలయ ఈవో స్నేహలత, ఆలయ ట్రస్టీ శిరోలీపం తూనాయక్, తహసీల్దార్ ఆర్పీ జ్యోతి, ఎంపీటీసీలు శ్రీనివాస్‌రెడ్డి, లచ్చిరాంనాయక్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీను, భాస్కర్‌నాయక్, అరుణ్‌కుమార్, వీరయ్య, నర్సింహ, భీక్యానాయక్, వెంకటేశ్, బీచ్చానాయక్, శ్రీనూనాయక్, ముత్యాలు, వెంకటయ్యయాదవ్, ఎట్టయ్యయాదవ్, భిక్షపతి, చంద్రయ్య, కుమార్, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు

పెద్దఅంబర్‌పేట, మార్చి 8: మున్సిపాలిటీ పరిధి కుంట్లూరులోని 278/2 సర్వేనంబర్‌లోని ప్లాట్లను ఆక్రమించి, అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని రేణుకా హోమ్స్ సంస్థ ఎండీ లక్ష్మణ్‌జీ, మరో ప్రతినిధి రాంబాబు యాదవ్ అన్నారు. ఈ విషయంపై హయత్‌నగర్ ఠాణాలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. షేక్‌లాల్ అహ్మద్ అనే వ్యక్తి తన అనుచరులతో కలిసి భూదాన్ భూమి పేరు చెప్పి రాత్రికి రాత్రే పట్టా భూమిలోని ప్లాట్లలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. కోర్టు నుంచి స్టేటస్ కో తెచ్చినా అక్రమంగా ప్లాట్లలోకి చొరబడుతున్నారన్నారు. రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు స్పందించి ప్లాట్ల యజమానులకు న్యాయం చేయాలని వారు కోరారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఆమనగల్లు : మహిళలతో కలిసి కేక్ కట్ చేస్తున్న జడ్పీటీసీ నేనావత్ అనురాధ

కడ్తాల్, మార్చి 8 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, మండల కేంద్రంలో నాయకులు తహసీల్దార్ ముంతాజ్, ఎంపీపీ కమ్లీమోత్యానాయక్‌తోపాటు పలువురు మహిళా అధికారులు, ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళలు రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు నర్సింహ, బీక్యానాయక్, బిచ్చానాయక్, మన్యంరెడ్డి పాల్గొన్నారు.

ఆమనగల్లు : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్పీటీసీ నేనావత్ అనురాధ ఆధ్వర్యంలో ఆమనగల్లు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్యాధికారి మైమునా బేగం ఆధ్వర్యంలో వేర్వేరుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మైమునాబేగంను సిబ్బంది సన్మానించారు. కార్యక్రమాల్లో ప్రభుత్వ దవాఖాన నర్సింగ్ ఆఫీసర్లు సునీత, మౌనిక, భూలక్ష్మి, రేణుక, సాయిలత, సంధ్య, ఆశ వర్కర్లు విజయ, సల్మా, మహిళలు స్వాతి, చంద్రకళ, అలివేలు, శారద, యాదమ్మ, కవిత ఉన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మహిళల రక్షణకు ప్రభుత్వాలు పెట్టపీట వేయాలి

పెద్దఅంబర్‌పేట : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అఖిల భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు నీలమ్మ అన్నారు. మున్సిపాలిటీ పరిధి రావినారాయణరెడ్డి కాలనీలోని సీపీఐ కార్యాలయంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సమాఖ్య మండల అధ్యక్షురాలు అరుణ, కార్యదర్శి వట్టి నవనీత ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో నీలమ్మ మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న దాడులను సమర్థంగా ఎదుర్కోవాలని, మహిళల రక్షణకు ప్రభుత్వాలు పెట్టపీట వేయాలని కోరారు.

తల్లిని మించిన దైవం లేదు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరు, మార్చి 8 : తల్లిని మించిన దైవం లేదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు నాని మహిళా స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు వేదవతి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మహిళా దినోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను ఒంటరిగా వదిలేయడం బాధాకరమని .. వారికి అండగా.. ఆసరాగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్‌గౌడ్, రాంరెడ్డి, సత్తయ్య పాల్గొన్నారు.

ఎల్‌వీ ప్రసాద్ కంటి వైద్యశాలకు నేత్రాలు దానం

గణపతి కృష్ణారెడ్డి (ఫైల్)

చేవెళ్ల రూరల్, మార్చి 8 : చేవెళ్ల మండల పరిధి చన్‌వెల్లి అనుబంధ గ్రామం ఇక్కారెడ్డిగూడ గ్రామానికి చెందిన గణపతి కృష్ణారెడ్డి (90) అనారోగ్యంతో శుక్రవారం మరణించాడు. కుటుంబ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. మరణించిన వృద్ధుడి నేత్రాలు 2015 సంవత్సరంలో ఇచ్చిన అంగీకారం మేరకు కుటుంబ సభ్యులు కుమారులు గణపతి విఠల్‌రెడ్డి, గణపతి మోహన్‌రెడ్డి ఎల్‌వీ ప్రసాద్ కంటి వైద్యశాలకు దానం చేశారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. ఇక్కారెడ్డి గూడ గ్రామస్తులు అందరం కలిసి 2015 సంవత్సరంలో మూకుమ్మడిగా అవయవ దానం చేస్తామని ప్రతిజ్ఞ చేశామన్నారు. గ్రామంలో ఇది 16వ వ్యక్తి నేత్ర దానమని పేర్కొన్నారు.